# ఇంటావిడ మొగుడు

నటరాజ్ ముక్కామల

'నేను యీ ఇంటి యజమాన్ని! .... అలా అని చెప్పే అధికారం మా'ఆవిడ నాకిచ్చింది'....

రాజేశ్వరి భర్తను ఎరిగున్న వాళ్లు అతన్ని చూసినప్పుడల్లా బహిరంగంగానే నవ్వుతారు.

ఇద్దరు పిల్లల ఆ తల్లికి భర్త.... కామేశ్వర్రావు!

అమాయకులూ .... తెలివి తక్కువ మొగుళ్లూ తెలివి గల భార్యల చేతుల్లో కీలు బొమ్మలని అనటానికి కొంచెం సబబుగానే వుంటుందేమోకానీ, నిజానికి కామేశ్వర్రావు చాలా తెలివైన వాడు. ఫస్ట్‌క్లాస్ యూనివర్శిటీ డిగ్రీ, నేమ్ ప్లేట్ మీద దాని ప్రక్క నున్న న్యాయ శాస్త్రపు మరో పట్టా అతని ఇంటలిజెన్స్‌కు నిదర్శనాలు.

'ఆఁ.... ఈ రోజుల్లో డిగ్రీలు సంపాదించుకోటమూ ఓ బ్రహ్మవిద్యా?' అని తీసిపారేసే వాళ్లు.... పోలీసులీ మధ్య పట్టుకున్న దొంగ సర్టిఫికెట్లు అమ్మే బాపతు లాంటి వాళ్ళ దగ్గర్నుంచి అతను వాటిని కొనుక్కోలేదనీ, పాసయిన ఏ పరీక్షలోనూ అతను ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌నూ ఆశ్రయించలేదనీ..నమ్మాలి! ఎందుకంటే ...ఈ రెండూ పచ్చి నిజం కాబట్టి!

కొంత మంది అంచనాలో....ఏపీఁ చేతకాని వాళ్లు భార్యా విధేయులుగా మిగిలి పోతారు. కానీ యీ కొంత మంది ప్రజాభిప్రాయాన్ని కామేశ్వర్రావుకు వర్తింపజేసే అవకాశం లేదు. ప్రతీ సిద్ధాంతానికీ ఓ మినహాయింపు వుంటుందనటానికి యిదో ఉదాహరణ. నెలకు ఎనిమిదొందల దాకా జీతం సంపాదించుకోగలిగే శక్తున్న మగాడు, ఇద్దరు పిల్లల తండ్రీ....ఏపీఁ చేతకాని వాడెలా అవగల్గుతాడు?

భయం, బిడియం, సిగ్గు....

కొందరు మగాళ్ళలోనూ యీ లక్షణాలుండటం సహజం! కామేశ్వర్రావు వ్యక్తిత్వాన్ని నిశితంగా పరీక్షించ కుండానే ఈ విషయాన్ని గ్రహించొచ్చును. కానీ మనిషి కుండే ఎన్నో రకాల బల హీనతలతో పోల్చి చూస్తే, వ్యసనాలతో బేరీజు వేస్తే ... ఇవేవీ అంత ప్రమాదకరమైనవి కావు. అందుకే కామేశ్వర్రావు, ఆ ఇంట్లోని మిగతా వాళ్లూ నిర్విచారంగా జీవిస్తున్నారు.

ఇంటి యజమానురాలి మొగుడిగా ప్రవర్తించటంలో, తనకు ఆపాదించబడ్డ ఆ 'హోదా'తో రాజీపడుతూ ఎలాంటి చీకూ — చింతా లేకుండా, హాయిగా కాపురం చేయటంలో..తప్పు



అతను అభిప్రాయప...
గున్న వాళ్లు ఎందుకు ఎగతాళి చేస్తారో కామేశ్వరరావుకు అర్థం కాదు.

'హెన్ పెక్డ్' అని పిలిపించుకోటానికి ఏ మాత్రం సిగ్గుపడక పోయినంత మాత్రాన తను సిగ్గులేని వాడై పోతాడా? .... మగాడిగా బ్రతకలేకపోతాడా?

మొదటి తేదీన అందుకునే జీతాన్ని పైసల్తో సహా భార్య చేతికి ఇవ్వటంతో అతను పొందే తృప్తి పరాయివాళ్ళకేం తెలుస్తుంది? ఆయన ఆఫీసుకు వెళ్ళేప్పుడు రోజూఖర్చుకుగాను రాజేశ్వరి నిర్ణయించిన రెండ్రూపాయల్నూ జేబులో పెట్టించుకుంటూ ఆమె బుగ్గల్ని ప్రేమతో నిమురుతూంటే అతని హృదయం అనుభవించే మధురానుభూతి ఆకాశపు అంచుల్ని తాకుతూంటుందని ఆ నవ్వే నాగన్నలకేంతెలుసు? రెండు టీలకయ్యే అరపై పైసలు, ఒక సిగరెట్ ప్యాకెట్ కు ఖర్చయ్యే నూట ముప్ఫై అయిదూ పైసలూ పోగా .... మిగిలినఐదుపైసలబిళ్ళను సాయంత్రం ఇంటికి రాగానే బాబిగాడి సేవింగ్స్ డబ్బాలో వేసి, దాన్ని గలగలలాడిస్తూ చిన్నవాడితో కాసేపు హాయిగా ఆడుకోటంలో కామేశ్వరరావు పొందే అనుభూతిని ఆ పరాయి వాళ్ళెలా పొందగలరు?

అందుకే ఆ ఎరిగున్నవాళ్ళు అతన్ని చూసి నవ్వుతారు. కానీ అది అతన్ని బాధించదు.

కాపురానికొచ్చిన మొదటి రోజు, "ఆరోగ్యం పాడుచేసే ఈ వెధవలవాట్లు మానెయ్యండి.... అన్న తన అభిప్రాయాన్ని రాజేశ్వరి వెలిబుచ్చినప్పుడు .... భార్య తన ఆరోగ్యం గురించి అలా అంటూందే కానీ, ఆమె ఎలాంటి ఆదేశాన్నీ జారీ చేయటం లేదనుకున్నాడు కామేశ్వరరావు.

అతనలా అనుకోవటం తప్పా?

"పదేళ్ళ అలవాటును ఉన్న పళంగా మానుకోవటం కష్టం! అదీకాక, నాకు మరే దురలవాట్లూ లేవు. ఇదీ తగ్గిస్తాను కానీ ఇలా ఒక్కసారిగా కాదనకు రాజేశ్వరి! ...." అంటూ తను ప్రాధేయపడటంలో 'సరండర్' కావటానికి సంబంధించిన ఎలాంటి 'ఎలిమెంట్' లేకపోవటం నిజమని అతని అంతరాత్మకు తెలిసినా,

"కంపెనీ బస్సు తప్పిపోయిన రోజున కామేశ్వరరావుసిగరెట్ కోటాలో సగానైనా తగ్గించుకోవాలి .... లేదా టీ త్రాగడాన్నైనా మర్చిపోవాలి! 'రెండింటిలో ఏది?' అన్న విషయంలో తుది నిర్ణయంతీసుకునే స్వాతంత్ర్యాన్ని మాత్రం అతని భార్య భర్తకేఇచ్చింది. షి ఈజ్ నాట్ ఎ డిక్టేటర్ ఎటాల్ టైమ్స్!...." అనటం అతని కొలీగ్ విలాసరావుకు అలవాటు.

"డబ్బు దుబారాచెయ్యొద్దని నాభార్య నాకు చెప్పటం.... అప్పుల పాలు అవకుండా ఇంట్లో మాకు అవసరమైనవన్నీ అమర్చుకోవాలన్న ఉద్దేశంతోనేకానీ, నామీద పగతో కాదు కదా! " అన్న తన మనసులోనిమాటను కామేశ్వరరావు

బైట పెట్టి, ఆ విలాస పురుషుడి నోరు మూయిస్తే బాగుంటుంది. కానీ ఆపని చేయడు.

అలా కుండ బద్దలు కొట్టినట్లు మాట్లాడితే ఎవరేమనుకుంటారోనన్న మొహమాటం కామేశ్వర్రావు నోటిని మూయించేస్తుంది. దాన్ని అవతలి వాళ్లు అది అతని చేతకాని తనంగా పరిగణించటమే కాక, ఒక్కొక్కప్పుడు రాజేశ్వరి చేతకూడా .... ప్రేమగానే— ఐనా .... నోట్లో నాలిక లేనివాడిగా పిలిపించుకోబడతాడు.

భార్య ఎప్పుడైనా కూరల మార్కెట్టుకు వెళ్ళలేకపోతే తను ఆ బాధ్యతను నెత్తినేసుకుని, అంత వరకూ అందరూ ఏరి పారేసిన పుచ్చు వంకాయలనూ, ముదురు బెండ కాయలనూ ఏరేరి, ఏ ఏటి ఒడ్డు నుంచో ఏరుకొచ్చిన గుండ్రాళ్ళతో తక్కువే తూయించుకుని, మామూలు ధర కన్నా పావు కిలోకు పది పైసల చొప్పున ఎక్కువే ముట్టజెప్పి వాటిని ఇంటికి మోసుకొచ్చినప్పుడు ....

"ఖర్మ! మీకు బేరం చేయాలంటే సిగ్గు! ....మంచివి ఏరి తీసుకోవాలంటే ఆ అమ్మే అవ్వ ఏమనుకుంటుందో, ఏం తిడుతుందోనన్న భయం! .... మధ్య వచ్చేది నేను! నా దగ్గర నోరు మెదప లేకపోయినా ఫరవాలేదు! బైటివాళ్ళ దగ్గర కూడా అలాగైతే ఎలాగండీ! ప్రతీ చోటా అంత బిడియపడితే ఎలా? .... అయినా మిమ్మల్నని ఏం లాభం?" అంటూ రాజేశ్వరి తనను తాను తిట్టుకుంటుంది.

అతనికి ఆ సమయంలో ఆమె



## రచయిత పరిచయం

పుట్టింది 1951లో, నందిగామలో. పెరిగింది ఖమ్మంలో. ఇంగ్లీష్ లిటరేచర్‌తో బియ్యే, హిందీలో రాష్ట్రభాషా విశారద పట్టభద్రుణ్ణి. ఈ చదువుల్తో సంబంధం లేని మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఐదేళ్ళ రైల్వే అప్రెంటిసషిప్ తర్వాత, ప్రస్తుతం ఆరేళ్ళ నుంచీ రైల్వే డివిజనల్ కంట్రోల్, సికింద్రాబాదులో "కంట్రోల్ టిఎక్సార్"గా పని చేస్తున్నాను. నా మొదటి కథ "పాపం కిట్టూ" 1968 లో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించబడింది. అప్పటి నుంచీ అడపా తడపా రాసే కథలు అన్ని పత్రికల్లో ప్రచురించబడుతున్నాయి.

నా ఈ కథకు ప్రత్యేక బహుమతి ఇచ్చిన జ్యోతి సంపాదకులకు కృతజ్ఞతలు!

హిమాలయాలంత ఎత్తులో .... అన్యాయాన్ని ఎదిరించేందుకు కంకణం కట్టుకుని పోరాడుతూన్న వీరవనితలా కనిపిస్తుంది.

'జనతా పార్టీ అయితేనేం? .... ఏ పార్టీ అయితేనేం?..ఎవరూ ధరలనూ, దొంగ వ్యాపారస్థులనూ అదుపులో పెట్టలేక పోతున్నారు' అంటూ ఆర్థిక వేత్తల నుంచీ అమ్మలక్కల వరకూ ఒకే రకంగా అభిప్రాయ పడుతూన్న రోజుల్లో....

కిరసనాయిలు దొరకడం .... ఎండా కాలపు శెలవు రోజుల్లో రైల్వే రిజర్వేషన్ దొరకటం కన్నా ఎక్కువ కష్టమై పోయిన ఓ సమయంలో...

తనతో పని చేస్తూన్న హోల్ సేల్ డీలర్ బావమరిది ఒకతను రెండు డబ్బాలు బ్లాక్ లో కన్నా కొంచెం తక్కువ ధరకే ఇప్పిస్తానంటే వెళ్ళి, సాధించి అప్పటికే చీకటి పడటంతో ఆదుర్దా పడుతూ, బేరంలో అర్ధరాత్రి అయి పోతుందేమోనన్న భయంతో....ఎదుట కనుపించిన మొదటి ఆటోలో ఎక్కి కూర్చుని ఇల్లు చేరి, మీటర్ చూపినంతగా కరెక్ట్ గా డబ్బులివ్వబోయాడు.

ఖాళీగా తిరిగెళ్లాలంటూ రెండ్రూపాయలు ఎక్కువడిగిన ఆటో డ్రైవర్ తో 'పోనీ మరో బాడుగ దొరికే వరకూ యిక్కడే వుండిపో!' అని అనాలనుకునీ, 'వెయిటింగ్ ఛార్జ్' ఇస్తానన్నా ఒప్పుకోడని తెలిసి, అతన్తో పోట్లాడే ధైర్యం లేక ఓ రూపాయి ఎక్స్ట్రాతో రాజీపడబోయాడు.

"ధర్మం యిస్తున్నారా?" అంటూ డబ్బు తీసుకోకుండా, 'బేరం లేదు' అన్న బోర్డు తగిలించుకుని వ్యాపారం చేస్తున్నట్లుగా మీటర్ మీద రెండ్రూపాయలు ఎక్కువకు ఒక్క పైసా కూడా తక్కువకు ఒప్పుకోనని పేచీ పెడుతూన్న డ్రైవర్ తో సమానంగా.... బూతు మాటలతో గొంతు చించుకుని వాదించే అలవాటూ, శక్తీలేని కామేశ్వర్రావు ఆ పరిస్థితితో పూర్తిగా కాంప్రమైజ్ కాబోయేందుకు సిద్ధమవబోతూంటే,

"మీ లాంటి వాళ్ళను చూస్తేనే ఇలాంటి వాళ్ళందరికీ మొత్త బుద్ధేస్తుంది...." అంటూ భర్త చెవి కొరికి.

"క్యాయేటీ? ఎక్స్ట్రాకైకూడేనా? ....మా ఇల్లేమైనా ఊరికి బయటక్కడో తగలడిందా? లేకపోతే నీ కళ్ళకు ఇప్పుడిది అర్ధరాత్రిగా కనిపిస్తూందా? కావాలంటే మీటర్ ప్రకారం తీసుకో ....లేదా పోయి ఎక్కడ చెప్పుకుంటావో చెప్పుకో! నువ్వు అరిచిగీపెట్టినా ఒక్కపైసాకూడాఎక్కువఇచ్చేదిలేదు!" ...." అంటూ హైదరాబాదీ వెరీస్పెషల్ హిందుస్తానీలో ....' సెట్ విన్' నాన్ స్టాప్ స్పెషల్ రేట్ బస్సులా దూసుకు పోతూన్న రాజేశ్వరి వాగ్ధాటికి తట్టుకోలేకపోయాడు.

"తుఫానైనా ఎదురించొచ్చును కానీ .... ఆడవాళ్ళ పెత్తనం కొంపల్నే ముంచేస్తుంది...." అని వృధాకాలయాపన మీద సణుక్కుంటూ, హ్యాండిల్ ని టక్కుటక్కుమని రెండుసార్లు కోపంగా ఆటోను స్టార్ట్ చేస్తూన్న డ్రెయివర్ కు

"ఏం? ఆడవాళ్ళ పెత్తనంలో నీకేం

అన్యాయం జరిగింది? నీకు చేతకాదు నోటికొచ్చినట్లు వాగినంత మాత్రాన ధైర్యమూ, గుండె బలమూ, పెత్తనం చెలాయించటం, రాజ్యాలను ఏలటమూ మాత్రం మానవు! ...." అంటూన్న రాజేశ్వరి మాటలు వినిపించి వుండవు కానీ....

ఆశ్చర్యంతో నోరు తెరుచుకొనివున్న కామేశ్వర్రావుమాత్రంఇంటి యజమానురాలితో పూర్తిగా ఏకీభవించాడు.

అలాంటి ఎన్నో సమయాల్లో రాజేశ్వరి తనజీవిత కథానాయికగా అతను ఊహించుకోవటానికి కారణం తనలో లేని తెగింపు, ధైర్యము లాంటి నాయక లక్షణాలు తన భార్యలో ఉన్నట్లు గుర్తించడమూ, తను మాత్రం ప్రతి విషయంలోను చాలా ఎక్కువ మోతాదులో బిడియపడటాన్ని తెలుసుకోగలగటమూనూ.

అతని సాధారణ బలహీనతను రకరకాలుగా ఆట పట్టిస్తూ,

"భార్య ఆజ్ఞలేనిదే చీమ చేత కూడా కుట్టించుకోడు గురుడు ...." అనటం ఎంతవరకూ సమంజసమో ఆ అనే వాళ్ళకే అర్థమవ్వాలి!

"ఆవిడ అదృష్టవంతురాలు ... !" అంటూ అందుకు కొంచెం ఈర్ష్యపడిపోయే టైపిస్ట్ మెట్టింద్లా వల్ల అతనికి ఎలాంటి నష్టమూలేదు కానీ,

"మనకూ ఇతని గాలి తగిల్తే మాత్రం చాలా ప్రమాదం ...." అని అతనికేదో అంటు వ్యాధిలాంటిది ఉన్నట్లుగా మాట్లాడుతూ ఎగతాళి చేసే మన్మథరావు లాంటివాళ్ళతోటే కొంపలం టుకుపోయేదీ, ప్రమాదాలు సంభవించేదీనూ.

అటువంటివాళ్ళ ముందు చెవిటివాడై పోవటమేఆరోగ్యకరం అందుకే కామేశ్వర్రావు సరిగ్గా అదే చేస్తాడు. ఆ మాటలను అతను లక్ష్యపెట్టక పోవడమే అతని గొప్పతనం.


రాజేశ్వరి తనకన్నా ఎన్నోరెట్లు తెలివైందనీ, ఎవరిని ఏ చెప్పుతో ఎలా కొట్టాలో తెలిసిన లోకజ్ఞానం కలదనీ కామేశ్వర్రావు దృఢాభిప్రాయం.

అందుకే తనను ఆమెతో పోల్చుకున్నప్పుడల్లా రాజేశ్వరి ఓ దేదీప్యమానంగా వెలిగే ఫ్లడ్‌లైట్‌గా ఊహించుకుంటూ... ఆమెముందు తనను తానో కిరసనాయిలు దీపంలా ఊహించుకుని, ఆమే కనుక తనజీవితంలోకి... ఉహుఁ, తనే కనుక ఆమె జీవితంలోకి అడుగు పెట్టి ఉండకపోతే తనబ్రతుకు ఎంతటి అంధ కారంలో అలమటించి పోతూ ఉండేదోనన్న భావన సృష్టించే బాధతో కాసేపు కుమిలిపోయాడు అంతలోనే.. తన భార్యకు ప్రధాన మంత్రి కాగలిగే అర్హత, తెలివి తేటలూ ఉన్నాయని ఎవరితోనూ అనకపోయినా, మనసులోనే రాజేశ్వరిని తనివితీరా పొగుడుతూ, ఆమెలాంటి ఆడదానికి తనను భర్తను చేసినందుకు ముక్కోటి దేవతలకూ తన కృతజ్ఞతలను భక్తితో విన్నవించుకుంటాడు ... జన్మజన్మలకూ తనను రాజేశ్వరి భర్తగా పుట్టించమంటూ.

ఇలా ప్రవర్తించటానికి కామేశ్వర్రావుకు వేపకాయంత వెర్రి వుందనడం



టో ఓ




భావ్యమూ కాదు, రోజూ జరిగే సంఘటనలను తన కళ్లారా తాను చూడలేని గుడ్డి వాడూ కాదు. అతని లోపాలను రాజేశ్వరి తన తెలివి తేటలతో రూపుమాపుతూ సంసారాన్ని కలతలూ, కలహాలూ లేకుండా సాగేటట్లు చేస్తూందని కామేశ్వర్రావుకు ఖచ్చితంగా తెలుసు.

అతను కోరుకొనేదీ అదే!

అందుకు ఎవరి మాట ఎవరు వింటేనేం?

అలాని, నిజానికి తను చెప్పిందానికల్లా భయస్తుడైన భర్త గంగిరెద్దులా తలాడిస్తాడు కదాని పులినోట్లో తల పెట్టమని రాజేశ్వరి భయపెట్టించదు.... అంతవరకూ వాచ్చినా, భార్యపైన తనకున్న ప్రేమతో ఆ పని చేయడానికీ వెనుకాడ్డు కామేశ్వర్రావు! తన మంచితనాన్ని అర్థం చేసుకున్న భార్యమాటను గౌరవించడం అవమానకరమని అతను ఏనాడూ భావించలేదు.

"మీకు మంచి ప్యాంట్లు మూడే వున్నాయి. వచ్చేనెల ఇంకోటి కుట్టించుకోండి" అంటూ తన ప్రతీ అవసరాన్నీ స్వయంగా గమనించే భార్యలో ఎంత వెదికినా మాత్రం ఆ భర్తకు అసంతృప్తి కలిగించే అవకాశం ఎలా

ఎదురవుతుంది?

అంతకన్నా ఏ మగాడికైనా కూడా ఇంకేం కావాలి?

"శాంతి లేనప్పుడు — అథారిటీ, అధికారం అంటూ పోట్లాడుకుంటే ఒరిగేదేముంది?" అనుకునే కామేశ్వర్రావు ఇల్లు ఓ చిన్న సైజు దేశం లాంటిదని భావిస్తాడు.

అధికార పార్టీ ఏదైనా, నాయకులు ఎటువంటి వాళ్ళయినా....దేశానికి ఏ ముప్పూ తీసుకురానంత వరకూ ఫరవా లేదు. "నేనంటే నేను" గొప్పని వాళ్ళలో వాళ్ళే పోట్లాడుకుంటూ కుట్రలు పన్నుకుంటూంటేనే అందరికీ కష్టాలొచ్చిపడేదీ....అశాంతి నెలకొనేదీ!

"ఈ ఇంట్లో నా పెత్తనం నడవాలి!" అని సరదాకైనా ఏనాడూ రాజేశ్వరి పవర్ కోసం ప్రాకులాడలేదూ.., అలా జరిగినా,

"వీల్లేదు....నేను బలవంతుణ్ణి తరతరాలుగా మా పార్టీవాళ్ళే ఈ కుటుంబ వ్యవస్థకు నాయకత్వం వహిస్తూ వచ్చారు....పదవిని నే చేపట్టాలి" అని కామేశ్వర్రావూ పోట్లాడడు.

ఇద్దరికీ కావలసింది కుటుంబ శ్రేయస్సు!

సంసారం హాయిగా గడిచిపోతూంది. ఎవరెన్ని చెప్పినా, ఎంత అట పట్టించినా, "సాఫీగా సాగిపోతూన్న తమ వివాహ జీవితంలో నిప్పులు కురిపించుకుంటే ఎవరికి మాత్రం లాభించేదేముంది?" అనుకోటం అతని తెలివి తక్కువతనమా?

"జీవితం ఇలా గడిచిపోతేచాలు!" అనుకుంటూ హాయిగా నిట్టూర్చే కామేశ్వర్రావును రెచ్చగొట్టడం ఎంత అమానుషం?

ఎంతో నేర్పుతో, కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుంటూ అన్నిటికీ సర్దుకుపోవటానికి అలవాటుపడ్డ కామేశ్వర్రావుకు....

"చేతకానివాడు"....


"కీలుబొమ్మ...." అంటూ రకరకాల రంగులు పులిమి, కథలేని రంగుల సినిమాగా రూపొందించిన వాళ్ళే....ప్రేక్షకులై,

"బావుళ్ళేదు" అనీ,

"పెళ్లాం మాట వింటే శంకరగిరి మాన్యాలు పట్టిపోతావు!....పుట్టగతులుండవు! ..." అనీ,

"ఆడది మొగవాణ్ణి అదుపులో పెట్టడం సృష్టికే విరుద్ధం! స్త్రీ మగవాడి చెప్పు చేతల్లో అణిగిమణిగి వుండకపోతే.. తన అందమైన కలలన్నీ బుగ్గిలో కలిసిపోయాయని దేవుడూ కన్నీరు కారుస్తాడు. సప్త సముద్రాలూ ఏకమై ఈ భూగోళాన్నంతటినీ ముంచేస్తాయి .... ప్రళయం సంభవిస్తుంది! సమస్త జీవరాసులూ అంతమైపోతాయి! ఇంతటి ఘోరం సంభవించటం నీకు తమాషాగా ఉందొచ్చు. కానీ నువ్వు నామరూపాల్లేకుండా కొట్టుకుపోతావని మాత్రం మర్చిపోకు!" అనీ,

"నీకు సిగ్గులేదూ? నువ్వు మగాడివి కాదూ? పెళ్లాం ఆడమన్నట్టు ఆడుతూ మగజాతికే తీరని కళంకం తీసుకొస్తు




న్నావు!... ఛీ ఛీ...." అనీ ...

సరదాకో, సీరియస్‌గానో అతన్ని రెచ్చగొట్టేవాళ్ళు ఆ భార్యాభర్తల సుఖశాంతుల్ని దోచుకోడానికి ప్రయత్నించే బందిపోటు దొంగలూ, ద్రోహులూ కాక మరేమవుతారు?

వాళ్ళను శత్రువులనీ, దోపిడిగాళ్ళనీ కాక మరేమనాలి?

"మీసా" లాంటి ఓ చట్టాన్ని ఇటువంటి వాళ్ళకోసం జారీచేసి, మీసాలు మెలేసే ఈ రకం వాళ్ళందరినీ బొక్కలోకి తోసేస్తే ప్రాణం హాయిగా వుండదూ?

"మేం ఇద్దరం ఓ అవగాహనకొచ్చి హాయిగా బ్రతుకుతున్నాం! మధ్యలో మీకెందుకండీ కళ్ళల్లో నిప్పులు?" అని ఆ భార్యాభర్తలు రోడ్డెక్కి బహిరంగంగా వీళ్ళ మొహాల మీద అడగలేరనేనా వీళ్ళందరి ధైర్యం?

లేక,

ఈ గాలి యిలా వ్యాపిస్తూంటే కొన్నాళ్ళలో ఆడవాళ్ళంతా ఏకమై,

"ఇనాళ్లూ మేం భర్తల అడుగులకు మడుగులొత్తాం! ఇక ఈ నిరంకుశత్వాన్ని సహించం! . ఇక నుంచీ కొన్నేళ్ళపాటు ఈ అధికారాన్ని మేం చేజిక్కించుకుంటున్నాం." అని విప్లవాన్ని లేవదీసి, మగాళ్ళందరినీ ఖైదీలుగా బంధి

ని భయమా?

ం ం ం

"అలా ఉన్నారేం?"

ఆ రోజు సాయంత్రం ఆఫీసు చి వచ్చిన భర్త నీరసంగా పక .ర్చీలో వాలుతూండగా అడిగింది శ్వరి.

"ఏం లేదు, కొంచెం తలనొప్పిగా దంతే!" చేతి గడియారం తీసి క్కనున్న స్టూల్ మీద పెడుతూ న్నడు కామేశ్వరావు.

అలవాటు ప్రకారం గడియారాన్ని మకోవటానికి చెయ్యి జాపి భార్య ౌ వంకే చూస్తూండి పోయింది. ఈ మధ్య భర్త మునుపటిలా ండా, అదోలా....మరీ ముభావంగా టాన్ని ఆ ఇల్లాలు ఆయోమయంగా నిస్తూనే వుంది. ఇంటికి నే తండ్రి తమను దగ్గరకు కుని ఆడిస్తూ కబుర్లు చెబుతాడని గో ఎదురుచూసే పిల్లలు కూడా -మొహంతో, నిరాశ నిండిన ళ్ళి మొహాన పులుముకుని తండ్రి ి ప్రవర్తనను అర్థం చేసుకోగలిగే లేని వాళ్ళయి ఇంటి నలు మూలలా వాళ్ళలా తచ్చాడుతూండడం ఇంకా గా వుందా తల్లికి. అతన్లో ని ర్పుకు కారణమైన దారుణాన్ని కూ ఊహించలేకపోతుంది శ్వరి.

, రాత్రి భోజనం దగ్గరకూడా ఆలోచిస్తున్నవాడిలా రెండు మెతు కెలికి, ఆ పని పూర్తయిందని డు కామేశ్వరావు. అతనికి ఎంతో ఇష్టమైన కొబ్బరిపచ్చడిని అలా కనీసం రుచైనా చూడకుండా లేచిపోవడం భార్యకు ఆశ్చర్యాన్నీ, బాధనూ కలిగించాయి.

పిల్లలిద్దరినీ పడుకోబెట్టి, రెండు చేతుల్నీ తలక్రింద పెట్టుకొని మంచం మీద నిటారుగా పడుకుని ఏదో తీవ్ర సమస్య గురించి దీర్ఘాలోచనలో మునిగిపోయినట్లున్న భర్తప్రక్కగా నిలబడి.

"కోపమా?" అని జీరబోయిన గొంతుతో అస్పష్టంగా గొణిగింది రాజేశ్వరి.

అప్రయత్నంగా కళ్ళు తెరిచి ఆమె వంక చూసాడతను.

"తెలీక నేను ఏదైనా తప్పు చేసుంటే.... అందుకు విధించేది ఇంత చిన్న శిక్షేనా?...." ఇక ఆ ఎడబాటును భరించలేనట్లు ఆమె అతని గుండెల మీద వాలిపోతూ వెక్కి వెక్కి ఏడ్చింది.

ఊహించని ఆ పరిస్థితిని వెంటనే ఎలా ఎదుర్కోవాలో తెలీక....ఆ గంభీర వాతావరణాన్నిఎలా తేలియపర్చాలో తోచక....సంభాషణ నెలా మొదలుపెట్టాలో అర్థంకాక సతమత మవుతున్నాడు కామేశ్వరరావు.

"ఉహూఁ! నీ తప్పేమీ లేదు రాజీ! మన అన్యోన్యతను చూసి ఓర్వలేని వాళ్ళ వాగుడు . విని మతి చలించి నేనే తప్పుగా ప్రవర్తిస్తున్నాను..... ఇంకెప్పుడూ అలా జరగదు! ఒట్టు!" అనుకుంటూ తను అవతలకు జరిగి, రాజేశ్వరికి తన ప్రక్కన ఎక్కువ చోటిచ్చాడు కామేశ్వరరావు!

తెలివైనవాడు కాబట్టి?!.... ❀